

సాక్షి గుంటూరు

శుక్రవారం । 20 । జనవరి । 2023



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్(దుగ్గిరాల): కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద గురువారం 1216 క్యూసెక్కులు విడుదల చేశారు. పలు కాలువలకు 1054 క్యూసెక్కులు విడుదల చేశారు.



పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 42.7200 టీఎంసీలు. ప్రాజెక్టు ఎగువ నుంచి 2000 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా దిగువకు 2200 క్యూసెక్కులు వదులుతున్నారు.

కరోనా జీరో



గుంటూరు మెడికల్ : గుంటూరు జిల్లా వ్యాప్తంగా గురువారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటి కూడా నమోదు లేదు. జిల్లాలో ఎక్కడా కరోనా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్

8,600 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



గుంటూరువెస్ట్: ఖరీఫ్ పంట కాలానికి జిల్లాలో ఇప్పటి వరకు 1132 మంది రైతుల నుంచి 8600 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని సివిల్ సప్లయీస్ జిల్లా మేనేజర్ జి.లక్ష్మి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికిగాను ఇప్పటివరకు రూ.7.40 కోట్లు చెల్లించామన్నారు. ధాన్యం సేకరించిన 21 రోజులలోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తున్నామని తెలిపారు. దీంతో పాటు గోతాలు, హమాలీ ఖర్చులు, రవాణా వ్యయం కూడా ధాన్యం డబ్బులతోపాటు ఖాతాల్లో వేస్తున్నామన్నారు. జిల్లాలో 102 ఆర్బీకేల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుపుతున్నామన్నారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉండేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 94913 92717 ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎటువంటి సమస్య ఉన్నా పరిష్కరించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు.

జోరుగా మిర్చి క్రయవిక్రయాలు



కొరిటిపాడు(గుంటూరు): మిర్చి క్రయవిక్రయాలు జోరుగా సాగాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంతగా గురువారం రైతులు 83,933 బస్తాలు యార్డుకు తరలించారు. ఈ-నామ్ ద్వారా 79,342 బస్తాలు విక్రయాలు జరిగాయి. మిర్చి ధరలు ప్రస్తుతం స్థిరంగా ఉండటంతో రైతులు అమ్మకాలకు ఆసక్తి కనబరుస్తున్నారు. కొత్త సరుకు యార్డుకు ఇప్పుడిప్పుడే వస్తుంది. ప్రస్తుతం ఉమ్మడి గుంటూరు జిల్లాతోపాటు కర్నూలు, ప్రకాశం తదితర ప్రాంతాల నుంచి వచ్చే మిర్చి అంత నాణ్యతగా ఉండటం లేదు. తాలు ఎక్కువగా వస్తుంది. అందుకే రైతులు నిల్వ పెట్టడం కంటే అమ్ముకునేందుకే మొగ్గు చూపుతున్నారు. మరీ తడిగా ఉన్న మిర్చిని యార్డుకు తీసుకువస్తున్నారని, ఫలితంగా ధరలపై ప్రభావం పడుతుందని అధికారులు పేర్కొంటున్నారు. ఆరబెట్టి యార్డుకు తీసుకువస్తే ఆశించిన ధర పడే అవకాశం ఉందని సూచిస్తున్నారు. నాన్ ఏసీ కామన్ రకం 334, నెంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.26,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.27,000 వరకు పలికింది. తాలు రకం మిర్చికి రూ.4,000 నుంచి రూ.12,000 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 40,524 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 572.80 అడుగుల వద్ద ఉంది. ఇది 263.5928 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ జలాశయం నుంచి కుడికాలువకి 9,700, ఎడమకాలువకు 6,556, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 12,978, ఎస్ఎల్‌బీసీకి 2,400, వరదకాలువకు 320 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 31,954 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 31,954 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 846.10 అడుగుల వద్ద ఉంది. ఇది 72.1974 టీఎంసీలకు సమానం.

22న చేనేత కార్మిక సంఘాల రౌండ్ టేబుల్

నెహ్రూనగర్(గుంటూరుఈస్ట్): చేనేత కార్మిక సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషుల రౌండ్ టేబుల్ సమావేశం ఈనెల 22న గుజ్జనగుండ్లలోని ప్రగడ కోటయ్య భవన్‌లో నిర్వహిస్తున్నట్లు సామాజిక న్యాయ కేంద్ర రాష్ట్ర కన్వీనర్ వై.కోటేశ్వరరావు (వైకే) గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 2023-24 వార్షిక బడ్జెట్లలో చేనేతలకు నిధులు కేటాయింపులు, చేనేత పరిశ్రమ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.2,000, గరిష్ట ధర రూ.2,700, మోడల్ ధర రూ.2,400 వరకు పలికింది.

ప్రచార్భాటమే.. ప్రాణాలు తీసింది

మీడియా ఎదుట తొక్కిసలాట బాధితుల ఆవేదన



గుంటూరులో హైకోర్టు రిటైర్డు జడ్జి నిర్వహించిన విచారణకు హాజరైన బాధితులు

- బాబు సభలో ముగ్గురు మృతిపై విచారణ
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ శేషశయనరెడ్డి

పట్నంబజారు/గుంటూరురూరల్: ''కొందరికి ఒళ్లంతా గాయాలు.. మరికొందరు సొమ్మసిల్లి పోయారు..ఇంకొందరు స్పృహ కోల్పోయారు.. కళ్ల ముందే తోటి మహిళలు ఊపిరి ఆడక విగతజీవుల్లా పడిపోయారు..సభా ప్రాంగణమంతా హాహాకారాలు.. భయాందోళనలో బిక్కుబిక్కుమంటూ చూస్తూ ఉండిపోయాం''..అంటూ నూతన సంవత్సరం రోజున జరిగిన ఘటనలో గాయాలపాలైన మహిళలు విచారణ కమిషన్ ముందు చెప్పిన మాటలవి. నిర్వాహకుల ప్రచార్భాటమే ప్రాణాలు తీసిందని అన్నారు. ఈ నెల 1వ తేదీన ఉయ్యూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికాస్‌నగర్‌లో జరిగిన ఎన్టీఆర్ జనతా వస్త్రాలు..చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ కార్యక్రమానికి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభ నిర్వహణ అనంతరం పంపిణీ కార్యక్రమం ప్రారంభించటంతో తొక్కిసలాట జరిగిన విషయం విదితమే. ఘటనలో కన్నావారితోటకు చెందిన ఆసియా, ఏటీ అగ్రహారానికి చెందిన గోపిదేశి రమాదేవి, షేక్ బీబీలు మృతి చెందగా సుమారు 30 మందిపైగా గాయాలపాలయ్యారు. ఈ క్రమంలో గురువారం గుంటూరు వచ్చిన రిటైర్డ్ హైకోర్టు జడ్జి శేషశయనరెడ్డి ఆధ్వర్యంలో విచారణ ప్రారంభమైంది. తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన కమిషన్, ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌లో బాధితుల సాక్ష్యాలు సేకరించింది. ఈ ఘటనకు ప్రత్యక్షసాక్షులు, గాయపడిన వారు మొత్తం కలిపి 25 మంది స్టేట్‌మెంట్లను కమిషన్ రికార్డు చేసింది. ఈ సంఘటన జరిగిన సమయంలో అక్కడే ఉన్న డీఎస్పీ సీతారామయ్య, సభకు అనుమతులు జారీ చేసిన డీఎస్పీ జెస్సీ ప్రశాంతి స్టేట్‌మెంట్ కూడా రికార్డు చేసింది. ఈ క్రమంలో కొంత మంది బాధితులు మీడియాతో వారి మనోగతాన్ని.. ఘటన సమయంలో జరిగిన పరిస్థితులను వివరించారు.

చంద్రబాబు వచ్చి వెళ్ళే దాకా...



చంద్రబాబు వస్తున్నారని చెప్పి మధ్యాహ్నం మూడు గంటల నుంచి కూర్చొబెట్టారు. చీరలు ఇస్తామని ఆశ చూపి సభ అయ్యే వరకు ఎవరిని కదలనివ్వలేదు. ఉయ్యూరు ఫౌండేషన్ ఇచ్చిన టోకెన్లకు ముద్ర వేసేందుకు పెద్ద క్యూనే ఉంది. కూర్చున్న చోటకే చీరలు తెచ్చి ఇస్తామని చెప్పి నమ్మబలికారు. ఆఖరికి ముగ్గురు మహిళలను పొట్టనబెట్టుకున్నారు. ఎంతో మందికి గాయాలయ్యాయి. వయసు పైబడిన దానిని.. తొక్కిసలాటలో గుండెల్లో నొప్పితో ఎంతో బాధపడ్డాను.

-కుమ్మా విమలమ్మ, కృష్ణబాబుకాలనీ

కానుకలు ఆశ చూపితే వెళ్లామయ్యా..



పేద కుటుంబాలకు చెందిన వాళ్ళం..చంద్రన్న కానుకలు, చీరలు ఇస్తామని ఆశ చూపితే వెళ్లామయ్యా. తీరా అక్కడకు వెళ్లిన తర్వాత ఎన్నో ఇబ్బందులు పడ్డాం. కనీసం బారికేడ్లు దాటి బయటకు కూడా రానివ్వలేదు. టోకెన్లకు ముద్రలు వేసే చోట ఎంతో రద్దీ ఉంది. ఈ రద్దీలో ముద్రలు వేసిన తరువాత అక్కడకు వెళ్తే.. అనుకోని ఘటనతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యాం. సొమ్మసిల్లి పోవటంతో గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నాతోపాటు నా కుమార్తె కూడా వచ్చింది కాబట్టి.. నేను క్షేమంగా బయటపడ్డాను.

-నల్లమేకల మంగమ్మ, తుఫాన్‌నగర్

వేమన పద్యాలకు పట్టం



వేమన విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి విడదల రజిని, చిత్రంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తదితరులు

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- వైభవంగా కొండవీడుకోటపై వేమన జయంతి
- అభివృద్ధిపై సీఎం దృష్టి సారించినట్లు వెల్లడి



వేమన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి రజిని, ఎమ్మెల్సీ డొక్కా, జెడ్పీ చైర్‌పర్సన్ క్రిస్టినా

యడ్లపాడు: భాష, సంస్కృతి, చారిత్రక వారసత్వ సంపదలను కాపాడి వాటిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశ్వకవి యోగి వేమన జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం కొండవీడు కోట పర్యాటక కేంద్రంలో గురువారం ప్రజాకవి వేమన జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. తొలుత కొండవీడు కొండపై ఉన్న వేమన విగ్రహానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో బాలభారతి-కొండవీడుకోట అభివృద్ధి కమిటీలు భాగస్వామ్యం వహించాయి. కార్యక్రమానికి కె.శివారెడ్డి అధ్యక్షత వహించారు. మంత్రి రజిని మాట్లాడుతూ ఒక్క వేమన జయంతి విషయంలోనే కాదు... కొండవీడు అభివృద్ధిలో ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. కొండవీడుకోట ఉనికి కోల్పోకూడదని రూ.70 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రెండోదశ ఘాట్‌రోడ్డు, పార్కు, పచ్చదనం, మౌలిక సదుపాయాలు కల్పించి కొత్త హంగులు తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనతో వేమన పద్యాలకు మరింత ప్రాచుర్యం లభించిందన్నారు. ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ యోగి వేమన సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకొంటూ, వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. వేమన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా మాట్లాడుతూ వేమన పద్యాలు సమసమాజ నిర్మాణానికి బాటలు వేశాయని అన్నారు. వేమన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ వేమన పద్యాల్ని అభిమానిస్తే..శతక సాహిత్యాన్ని గౌరవించినట్లేనని అన్నారు. ప్రజల జీవన విధానం పద్యాల రూపంలో వచ్చాయన్నారు. సరళమైన తెలుగు పదాలతో వేమన పద్యాలు మౌఖికంగా విశ్వ వ్యాప్తి అయ్యాయని పేర్కొన్నారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ పుస్తకాలపై కాకుండా ప్రజల నాల్కలపై పద్యాలను రాసిన మౌఖిక కవి వేమన అన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి రామచంద్రరావు మాట్లాడుతూ వేమన జయంతికి నెల రోజుల ముందు నుంచే కొండవీడు కోటకు వచ్చే పర్యాటకులు, విద్యార్థులకు వేమన పద్యాల పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తున్నామన్నారు. వేమన శతకాల 7వ ముద్రణ ప్రతులు, నూతన సంవత్సరం కాలెండర్‌లను అతిథులు ఆవిష్కరించారు. డీఆర్వో వినాయకం, డీఎఫ్‌వో ఎన్ రామచంద్రరావు, యడ్లపాడు, ఫిరంగిపురం ఎంపీపీలు పి ఝాన్సీ, నర్గీస్, కొత్తపాలెం, కొండవీడు సర్పంచ్‌లు ఎంవీ సుబ్బారావు, మహమ్మద్ యూనీస్, ఘంటా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో బహుళ ప్రయోజనాలు

రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్



మాట్లాడుతున్న విజయ్‌కుమార్, వేదికపై రామారావు, రాయుడు తదితరులు

కొరిటిపాడు(గుంటూరు): పెట్టుబడి లేని వ్యవసాయం ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, ఆధునిక వ్యవసాయ పద్ధతులకు రైతులు స్వస్తి చెప్పి పురాతన వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించేలా చూడాలని రైతు సాధికారత సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు (ఏపీసీఎన్ఎఫ్ ప్రాజెక్టు) ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకొకటి చొప్పున 26 మండలాలను ఆదర్శ మండలాలుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. గుంటూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రెండు రోజులపాటు ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి డీపీఎం (జిల్లా ప్రాజెక్టు మేనేజర్ల)ల సమావేశంలో రెండో రోజైన గురువారం ఆయన మాట్లాడారు. ఆదర్శ మండలాల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని వేగంగా రాష్ట్రంలోని రైతులందరికీ చేరవేయాలన్నారు. మహిళా సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేసేలా వాటిని బలోపేతం చేయాలని సూచించారు. ఈ ఏడాది అందరూ కాంపాక్ట్ బ్లాక్‌లపై ప్రత్యేక శ్రద్ధ ప్రదర్శించాలని, ఒకేచోట అధిక విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల పక్క పొలాల్లో నుంచి వచ్చే రసాయనాల బెడద ఉండదని, మార్కెటింగ్‌కు కూడా మంచి సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు విత్తనాల కోసం ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి ఆర్బీకే పరిధిలో విత్తనాల స్వయం సమృద్ధి సాధించాలని అన్నారు. విత్తనాల కోసం మూడేళ్ల ప్రణాళికలు ఉండాలని సూచించారు. ప్రీ మాన్‌సూన్ డ్రై సోయింగ్(పీఎండీఎస్) విధానం వల్ల రైతులు ఇక మీదట వర్షాల కోసం ఎదురు చూడాల్సిన అవసరం ఉండదని, ఈ పద్ధతి వల్ల ప్రతి ఎకరా నేల ఒక వాటర్ షెడ్ లేదా రిజర్వాయర్‌గా తయారవుతుందని అన్నారు. ఖరీఫ్ ప్రణాళిక, పీఎండీఎస్, జిల్లా ప్రాజెక్టులో ఉండవలసిన సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళిక, ఈ-క్రాప్ బుకింగ్, మార్కెటింగ్, ఆరోగ్యం, పౌష్టికాహారం తదితర అంశాలపై చర్చించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు ఆయా జిల్లాల్లో జరుగుతున్న ఉత్తమమైన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రైతు సాధికార సంస్థలో పనిచేసే వివిధ విభాగాల అధికారులు తమ అంశంలో ఈ ఏడాది ఎలాంటి ఫలితాలు ఆశిస్తున్నారనే విషయాలను జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు వివరించారు. సమావేశంలో రైతు సాధికార సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామారావు, సీనియర్ కన్సల్టెంట్లు డాక్టర్ రాయుడు, జి.మురళీధర్, ప్రాంతీయ కో-ఆర్డినేటర్లు చంద్రశేఖర్, వెంకట్రావు, కృష్ణారావు, ప్రకాష్‌రావు, అన్ని జిల్లాల ప్రాజెక్టు మేనేజర్లు, అదనపు ప్రాజెక్టు మేనేజర్లు, స్టేట్ టీం అధికారులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి మట్టినమూనా పరీక్షలు

అచ్చంపేట:పల్నాడు జిల్లా అచ్చంపేట మండల సరిహద్దులోని మాదిపాడు నుంచి కృష్ణానదిపై ఎన్టీఆర్ జిల్లా ముక్త్యాల వరకు బ్రిడ్జి నిర్మాణానికి నదీ లోతుల్లో మట్టినమూనాలు పరీక్షించేందుకు ఆర్వీ అసోసియేట్స్ ఆధ్వర్యంలో మెర్క్యురీ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ గురువారం పనులు చేపట్టింది. ప్రత్యేక యంత్రాలతో కృష్ణానది లోతుల్లో మట్టిని వెలికితీసి పటిష్టతను, నది లోతులను, ఇవతలి ఒడ్డు నుంచి అవతలి ఒడ్డు వరకు ఉన్న దూరాన్ని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణానికి అనువైన ప్రాంతం క్షుణ్ణంగా పరిశీలించారు. డీపీఆర్ తయారు చేసే పనులలో నిమగ్నమయ్యారు. ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బ్రిడ్జి నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించనుండటంతో పనులు వేగవంతం చేస్తున్నారు. కృష్ణానదిపై బ్రిడ్జి ఆవశ్యకతను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ముఖ్యమంత్రికి వివరించడంతో రూ.70 కోట్ల నాబార్డు నిధులు మంజూరు చేయించిన విషయం తెలిసిందే.

దీర్ఘ ప్రయాసలకు చెక్!

- బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కళ్లెం వేసేలా..
- ఇంటింటికి తిరిగి ఉచితంగా వైద్య పరీక్షలు
- డిజిటల్ హెల్త్ ఐడీ కార్డు సైతం అందజేత
- ప్రతి ఒక్కరూ హెల్త్ సర్వే చేయించుకోవాలి



గుంటూరు నగరంలో ఇంటింటికి తిరిగి వైద్యపరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

గుంటూరు మెడికల్: వ్యాధులు వచ్చాక చికిత్స చేయించుకోవడానికి అనేక ఇబ్బందులు పడడంతో పాటు, ఎక్కువ మొత్తంలో డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుంది. వ్యాధులు రాకుండానే ముందస్తుగా గుర్తించి ప్రాథమిక దశలోనే చికిత్స చేయడం ద్వారా వాటి బారిన పడకుండా ప్రజలను కాపాడవచ్చని ప్రభుత్వం వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లో ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేసి ముందస్తుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు సైతం చేస్తున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల్లో వ్యాధులు ఉన్నట్లు తేలితే తక్షణమే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఉచితంగా చికిత్స అందించి మందులు సైతం ఉచితంగా అందిస్తున్నారు. గతంలోనే వ్యాధులతో బాధపడుతున్నట్లు ప్రజలు సర్వేలో వైద్య సిబ్బందికి తెలియజేస్తే తక్షణమే వారికి సంబంధిత వ్యాధుల నియంత్రణకు కావాల్సిన మందులను ఉచితంగా అందిస్తూ వైద్య సేవలను సైతం సమీపంలోని వైద్య అధికారి ద్వారా ఉచితంగా అందిస్తున్నారు.

ప్రతిరోజూ వైద్య సిబ్బంది సర్వే...

గుంటూరు జిల్లాలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా 2021 డిసెంబరు నుంచి వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లోని ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ వ్యాధుల బారిన పడే అవకాశాలు ఉన్నాయా, లేదా అనే విషయాలను వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి తెలుసుకుంటున్నారు. ప్రాథమిక దశలోనే వ్యాధులను ముందస్తుగా గుర్తించి వ్యాధి నివారణ, నియంత్రణకు మందులు ఉచితంగా అందిస్తున్నారు. ప్రతిరోజూ ఒక్కో ఏఎన్ఎం ఐదు ఇళ్లల్లో కుటుంబ సభ్యులందరి హెల్త్ సర్వే చేసి సదరు వివరాలను తక్షణమే ఏఎన్ఎం ఏపీ హెల్త్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రతిరోజూ 20 డిజిటల్ హెల్త్ ఐడీ కార్డులను ఏఎన్ఎం ఆన్‌లైన్‌లో నమోదుచేస్తారు. జిల్లా వ్యాప్తంగా 688 మంది ఏఎన్ఎంలు డోర్ టూ డోర్ సర్వే ద్వారా హెల్త్ సర్వే చేస్తున్నారు.

డిజిటల్ హెల్త్ ఐడీతో బహుళ ప్రయోజనాలు..

వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి హెల్త్ సర్వే చేసిన వివరాలను డిజిటల్ హెల్త్ ఐడీ కార్డు ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. డిజిటల్ హెల్త్ ఐడీ కార్డు ఆధార్ కార్డు మాదిరిగా 14 అంకెలతో ఉంటుంది. ప్రతి ఒక్కరికి 14 అంకెలతో కూడిన డిజిటల్ హెల్త్ ఐడీ కార్డును అందిస్తారు. ఈ కార్డు ద్వారా దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఒకసారి వైద్య సేవలు పొందిన పిదప సదరు వివరాలను డిజిటల్ హెల్త్ ఐడీలో నమోదు చేస్తారు. తద్వారా ఓపీ చీటీలు తీసుకుని ఆసుపత్రుల చుట్టూ తిరిగే పనిలేకుండా కేవలం 14 అంకెల డిజిటల్ హెల్త్ ఐడీ కార్డు నంబరును ఆసుపత్రి సిబ్బందికి తెలియజేస్తే రోగి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు. ఒకరోగి ఏ జబ్బుతో ఏ ఆసుపత్రిలో ఎప్పుడు చికిత్స పొందాడు? సదరు రోగికి ఏ వైద్యుడు ఏమేమి వైద్య పరీక్షలు చేశాడు? ఏఏ మందులు వాడాలని సూచించారు? రోగి ఆసుపత్రిలో ఎన్నిరోజులు చికిత్స పొందాడు? ఎప్పుడు డిశ్చార్జి అయ్యాడు? తదితర వివరాలన్నీ కూడా డిజిటల్ హెల్త్ ఐడీ కార్డు ద్వారా తెలుసుకోవచ్చు.

14 లక్షల మందికి స్క్రీనింగ్ పూర్తి..

జిల్లావ్యాప్తంగా నాన్‌కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాలు దాటిన జనాభాకు ఏఎన్ఎంలు బీపీ, షుగర్, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఇతర కుటుంబ సభ్యులకు సైతం ఎత్తు, బరువు, రక్తహీనత ఉందా? లేదా? టీబీ, మలేరియా, కుష్టు ఇతర వ్యాధులు ఏమైనా ఉన్నాయా? అనే విషయాలను పరీక్షించి తెలుసుకుంటున్నారు. జిల్లాలో 30 ఏళ్ల పైబడిన వారు 19,73,456 మంది ఉండగా, వీరిలో 14,89,457 మందికి హెల్త్ స్క్రీనింగ్ సర్వే పూర్తి చేశారు. హెల్త్ స్క్రీనింగ్ చేయించుకున్నవారిలో బీపీతో బాధపడుతున్న వారు 1,00,652 మంది, షుగర్‌తో బాధపడుతున్నవారు 88,747 మంది ఉన్నట్లు నిర్ధారించారు. బీపీ, షుగర్ రెండు జబ్బులతో బాధపడుతున్నవారు 49,705 మంది ఉన్నట్లు వైద్య సిబ్బంది నిర్ధారించారు. వ్యాధులతో బాధపడుతున్నవారికి తక్షణమే వ్యాధి నియంత్రణ కోసం ఉచితంగా మందులు అందజేశారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సమీపంలోని వైద్యులతో ఉచితంగా వైద్య సేవలు అందించారు.

వైద్య సిబ్బందికి సహకరించాలి



వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి డిజిటల్ హెల్త్ సర్వే చేస్తున్నారు. వైద్య సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ప్రతిఒక్కరూ వైద్య సిబ్బందికి సహకరించి కుటుంబ సభ్యులంతా వారి ఆరోగ్య వివరాలు తప్పనిసరిగా అందించండి. తద్వారా భవిష్యత్తులో వ్యాధులు రాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకునే అవకాశం కలుగుతోంది. అంతేకాకుండా డిజిటల్ హెల్త్ ఐడీ కార్డు ద్వారానే భవిష్యత్తులో వైద్య సేవలు లభిస్తాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య సిబ్బంది హెల్త్ సర్వేకు ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వివరాలు అందించాలి.

– డాక్టర్ అమృతలూరి శ్రావణ్‌బాబు, ఎన్‌సీడీ జిల్లా నోడల్ ఆఫీసర్

ముందు జాగ్రత్తలతో వ్యాధులకు చెక్



ప్రభుత్వం దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ప్రజలను కాపాడేందుకు ముందస్తుగా వైద్య సిబ్బంది ద్వారా ఇంటింటికి హెల్త్ సర్వే చేయిస్తుంది. ప్రజలు ఈ సర్వేను ఉపయోగించుకుని ఉచితంగా చేస్తున్న వైద్య పరీక్షలు చేయించుకోవాలి. వైద్య సేవలు కూడా ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది. వీటిని వినియోగించుకుని దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా కొద్దిపాటి జాగ్రత్తలతో కాపాడుకోవచ్చు.

–డాక్టర్ జి.హనుమంతరావు, ఇన్‌చార్జి డీఎంహెచ్ఓ

క్యారమ్స్ పోటీలకు జిల్లా జట్టు పయనం



జిల్లా క్యారమ్స్ జట్టుతో అబ్దుల్ జలీల్

గుంటూరు వెస్ట్ (క్రీడలు): శుక్రవారం నుంచి విజయవాడలో జరగనున్న అంతర్ జిల్లాల జూనియర్ బాలబాలికల క్యారమ్స్ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు గుంటూరు జిల్లా క్యారమ్స్ సంఘం కార్యదర్శి షేక్ అబ్దుల్ జలీల్ గురువారం తెలిపారు. గత నాలుగు క్రితం జట్టును ఎంపిక చేసి తానే శిక్షణనిచ్చానన్నారు. ఈ పోటీలు రాష్ట్ర క్యారమ్స్ సంఘం పర్యవేక్షణలో జరుగుతాయని చెప్పారు.

జట్టులో బాలురు: టి.సంతోష్, ఎస్కే కాబా కౌశన్, ఎం.మనోజ్, జైసాయి, డి.దేవరాజ్, ఎస్కెవి కౌశిక్.

బాలికలు: బి.నవ్య, శ్రీరమ్య, ఎస్కే ఫర్హీన్, హర్షిత, డి.రాజ్యలక్ష్మి, జి.మయూక. యువకులు: ఎం.రాజ్ కుమార్, ఎస్.వి. శివప్రసాద్.

సాక్షి ఉద్యోగ అవకాశాలు ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED

ప్రముఖ జయహనుమాన్ ఏజన్సీలో పనిచేయుటకు స్త్రీ/పురుషులు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.

70321 52555
98481 34789

సాఫీగా సంక్షేమ పథకాల అమలు

కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు వెస్ట్: సంక్షేమ పథకాల అమలు, భూముల రీ సర్వే ప్రక్రియ వేగంగా జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన వీడియో సమావేశానికి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూ సర్వే రెండో దశ జరుగుతోందన్నారు. ఆధునిక పరిజ్ఞానంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రైతుల నుంచి, ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. జగనన్న ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులు నిర్మాణాలకు ముందుకు వస్తున్నారన్నారు. సచివాలయ, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది వారికి అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు 1132 మంది రైతుల నుంచి 8,600 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. రూ.7.40 కోట్ల నగదు కూడా రైతుల ఖాతాల్లోకి జమయ్యాయని తెలిపారు. రబీకి కూడా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివన్నారాయణశర్మ, డీఆర్వో చంద్రశేఖరరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అలరించిన చిత్ర బృందం క్రికెట్ మ్యాచ్

వీవీఐటీలో 'వినరో భాగ్యము విష్ణుకథ' సందడి



క్రికెట్ ఆడుతున్న వినరో భాగ్యము విష్ణుకథ చిత్ర హీరో కిరణ్ అబ్బవరం

పెదకాకాని: అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్ బ్యానర్‌పై కిరణ్ అబ్బవరం, కాశ్మీరా హీరో, హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం వినరో భాగ్యము విష్ణుకథ ఫిబ్రవరి 17వ తేదీ విడుదల కానున్న నేపథ్యంలో సినిమా బృందం చిత్ర ప్రచారాన్ని వినూత్నంగా ప్రారంభించింది. నంబూరు వీవీఐటీ కళాశాలను గురువారం సందర్శించిన చిత్ర బృందం కళాశాల క్రికెట్ జట్టుతో క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొని విద్యార్థులను అలరించారు. ఈ క్రికెట్ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన విద్యార్థి కె.సైదులు చేతులు మీదుగా చిత్రంలోని 2వ పాట ఓ బంగారం అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఈ చిత్రం చాలా ప్రత్యేకమైందని, అందరినీ అలరించే విధంగా సినిమా రూపొందినట్లు తెలిపారు. అందరూ ఈ చిత్రాన్ని చూసి ఆదరించాలన్నారు. వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ సినిమా పేరుకు తగిన విధంగా మంచి విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత బన్నీవాసు, దర్శకుడు కిషోర్ అబ్బూరి, సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.అరుణ్‌కుమార్, డాక్టర్ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

వేమన తెలుగువారు కావడం గర్వకారణం



యోగి వేమనకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, జేసీ రాజకుమారి



వేమనకు నివాళులర్పిస్తున్న ఏఎస్పీ సుప్రజ

ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్

గుంటూరు వెస్ట్: ప్రజా కవి యోగి వేమన తెలుగువారు కావడం మన అదృష్టమని శాసన మండలిలో ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. యోగి వేమన 351వ జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో డొక్కా, జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డొక్కా మాట్లాడుతూ ప్రపంచ సాహిత్యంలో తొలి అభ్యుదయ కవి యోగి వేమనన్నారు. మహాకవి శ్రీశ్రీ సైతం తెలుగు కవిత్వంలో తిక్కన, వేమన, గురజాడ మూలపురుషులని కొనియాడారని గుర్తు చేశారు. గుర్రం జాషువా పద్య కవిత్వం రాయడానికి ప్రేరణ వేమనని చెప్పారు. యోగి వేమన వెళ్లిపోయినా ఆయన సాహిత్యం, పద్యాలు నిత్యం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని లాలిస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి ఎందరో మహనీయులు కృషి చేశారని, అందులో వేమనకు ప్రత్యేక స్థానముంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని చెప్పారు. డీఆర్వో చంద్రశేఖరరావు, సెప్ సీఈఓ వెంకట నారాయణ, సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూదనరావు, డీఎస్ఓ పద్మశ్రీ వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

నగరంపాలెం(గుంటూరు): అనాటి సమాజ పోకడలపై గళమెత్తి, భాషను, భావాన్ని పద్యరూపంలో ప్రజలకు చేరువ చేసిన మహనీయుడు యోగి వేమన అని జిల్లా ఏఎస్పీ (పరిపాలన) కె.సుప్రజ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గురువారం ప్రజాకవి యోగి వేమన జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎస్పీ (క్రైం) ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ వేమన పద్యాలు నేర్చుకుని, భావాన్ని అర్థం చేసుకుని జీవితంలో ఆచరిస్తే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ (ఏఆర్) కె.కోటేశ్వరరావు, అసెంబ్లీ చీఫ్ మార్షల్ ఏడుకొండలురెడ్డి, తుళ్లూరు డీఎస్పీ పోతురాజు, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, ఆర్‌ఐలు థామస్‌రెడ్డి, రమేష్‌కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

జర్మనీలో స్టాఫ్ నర్సులుగా ఉద్యోగావకాశాలు

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ), మ్యాజిక్ బిలియన్ సంయుక్త ఆధ్వర్యంలో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం పూర్తి చేసిన అభ్యర్థులకు జర్మనీలో స్టాఫ్ నర్సులుగా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 ఏళ్ల వయసు కలిగి, సాధారణ ఆస్పత్రుల్లో రెండేళ్ల పాటు పనిచేసిన వారితో పాటు నూతన గ్యాడ్యుయేట్లకు పెద్దల సంరక్షణ ఆస్పత్రుల్లో అనుభవం, జర్మన్‌భాష నేర్చుకునేందుకు ఆసక్తి ఉండాలని తెలిపారు. నెలకు రూ.1.80 లక్షల నుంచి రూ.రెండు లక్షల వరకు వేతనంతో పాటు ప్రొఫెషనల్‌గా గుర్తింపు పొందిన తరువాత నెలకు రూ.2.45 లక్షలు చెల్లిస్తారని పేర్కొన్నారు. వీసాతో పాటు జర్మనీ వెళ్లేందుకు టిక్కెట్ సదుపాయంతో పాటు ఐదేళ్లు ఒకే ఆస్పత్రిలో పని చేస్తే పెన్షన్ సదుపాయం వర్తిస్తుందని తెలిపారు. జీవిత భాగస్వామితో పాటు పిల్లలకు వీసా, జర్మన్ గుర్తింపు కోసం శిక్షణ, సామాజిక భద్రతా ప్రయోజనాలు, ఉచిత ఆరోగ్యం, పిల్లలకు విద్య, ప్రయాణంలో సబ్సిడీలు వర్తిస్తాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇతర వివరాలకు 9347372996 నంబర్లో తమ ప్రతినిధి శ్రావణిని సంప్రదించాలని తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt 8008145899

REAL ESTATE

■ నరసరావుపేట మున్సిపాలిటీ దగ్గరలో DTCP అప్రూవల్ L.P.No: 09/2017/G ఓపెన్ ప్లాట్స్ కలవు. సెంటు 2లక్షలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ & సులభ వాయిదా పద్ధతి 8827894789

HOUSE FOR SALE

■ SVN కాలనీ Extn., శారదామాసనగర్ '0' లైను, జయంతినగర్ 1వ లైనులో 330 చ॥ గ॥ (40x76), 3మంది బెడ్ రూమ్‌లు ప్లాట్స్ కట్టిన బిల్డింగ్ అమ్మకమునకు కలదు.2.40 Crore సంప్ర॥ 94415 08588.

PLOT FOR SALE

■ 114 గజాల ప్లాట్ కేవలం రూ. 5,13,000/-లకే కాటూరి మెడికల్ కాలేజి దాటిన తరువాత నడింపాలెం, చిన్నకొండ్రుపాడు దగ్గరలో, వాయిదాల పద్ధతి కూడా కలదు. 9182427784

■ నరసరావుపేట కలెక్టర్ ఆఫీసుకు అతి దగ్గరలో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని ఉన్న ఏకైక DTCP అప్రూవ్డ్ లే అవుట్ (LP No.29/2022/G) KK గ్రీన్ సిటీ నందు 4 సెంట్లలో 13 యూనిట్ల కట్టుబడిలో ఇండిపెండెంట్ ఇళ్ళు కేవలం 32 లక్షలలో అమ్మకానికి కలవు. కాల్: 7098861159

SERVICES

GOLD FINANCE

■ శ్రీనివాస్ గోల్డ్ కంపెనీ : బంగారం కొనబడును బ్యాంకులు, ముత్తూట్, ఏ ఇతర సంస్థలోనైన వున్న బంగారం విడిపించి ఆ రోజు మార్కెట్ రేటు ప్రకారం కొనబడును. సంప్ర॥8106615807

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర॥ 98590 57777

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

HEALTH CARE

ఆయుర్వేదం

■ బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర: 9603055647, 7995392747

MISSIONARY FOR SALE

■ మంచి అవకాశం. తాగినదేసే (వేస్ట్) కొబ్బరి బొండాల నుంచి కొబ్బరి పీచుతీసి కొబ్బరి తాడును తయారుచేసే మంచి రన్నింగ్‌లో ఉన్న మిషనరి అమ్మకమునకు కలదు. 8247510989/ 8143831310

WANTED

■ ప్రముఖ స్టార్ హోటల్ గీతా రీజెన్సీ నందు పని చేయుటకు ఈ క్రింది సిబ్బంది కావలెను. రూమ్‌బాయ్స్, మెయింటెనెన్స్, ఆర్డర్ టేకర్స్ (వెజ్ & నాన్‌వెజ్), రెస్టారెంట్ వెయిటర్స్ (వెజ్ & నాన్‌వెజ్), స్టోర్ కీపర్స్, వాష్, ప్యాంట్రీ మరియు హౌస్ కీపింగ్ బాయ్స్ వెంటనే కావలెను. సంప్ర॥ హోటల్ గీతా రీజెన్సీ, 4/1, అరండల్ పేట, గుంటూరు. సెల్: 9866319730

■ గుంటూరులోని ప్రముఖ కళాశాల నందు పని చేయుటకు స్పోకెన్ స్కిల్స్ ట్రైనర్, అనుభవజ్ఞులైన లేడీ వార్డెన్స్ కావలెను. 9010455596, 9666777060

■ గుంటూరులోని ప్రముఖ యాడ్ ఏజన్సీ నందు చేయుటకు కోరల్‌డ్రా, ఫొటోషాప్ డిజైనర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 9888597775

■ నంబూరులోని శ్రీమతి శశగల ప్రమీల జూనియర్ & డిగ్రీ కాలేజి నందు పనిచేయుటకు ఇంగ్లీష్, Sanskrit, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కామర్స్,ఎకనామిక్స్,సివిక్స్‌సబ్జెక్టులు బోధించుటకు స్టాఫ్ M/F కావలెను ✆ 9440447967

■ ప్రముఖ ట్రాక్టర్ షోరూమ్‌లో వ్యవసాయ పనిముట్లు మార్కెటింగ్ చేయుటకు గుంటూరు, తెనాలి, మంగళగిరి, సత్తెనపల్లి ఏరియాలలో పనిచేయుటకు సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్ &కంప్యూటర్‌ఆపరేటర్స్ కావలెను ఆకర్షణీయమైనజీతం+ ఇన్సెంటివ్స్ ✆ 7995078156

■ స్మాష్ బ్యాడ్మింటన్ అకాడమి (నగరాలు కావేరి హోటల్ రోడ్డు) నందు పనిచేయుటకు బ్యాడ్మింటన్ కోచ్‌కావలెను. జీతం 14,000/-, ఉ॥ 5 -10, సా॥ 5-11 సంప్ర॥ 8074923334

■ గుంటూరులో పనిచేయుటకు యువతి / యువకులు కావలెను. జీతం 10,000/- + కమిషన్ + పెట్రోల్. సంప్ర॥ 9154341635

■ విశ్వనాధ్ స్టూడియోలో వర్క్ చేయుటకు ఫొటో ఫ్రేమ్ వర్క్స్ మరియు హెల్పర్స్ కావలెను. 7వలైను మెయిన్ రోడ్డు అరండల్ పేట, గుంటూరు. సంప్ర॥ 8886649439

■ MNC, IT సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో డేటా ఎంట్రీ రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, అకౌంటెంట్స్, సూ॥వైజర్స్, ఆఫీస్ ఇన్‌చార్జి, వెరిఫికేషన్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ బాయ్స్ Qul:10th-PG సంప్ర॥ 7989978590

■ గుంటూరులోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు డ్రైవర్స్, సూపర్‌వైజర్స్, లేడీ టెలికాలర్స్, ఆఫీస్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 9888804848, 9703777458

■ గుంటూరు, బోయపాలెం సమీపంలో స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీ ఆఫీసర్, సూపర్ వైజర్, గార్డ్స్ కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ భోజన సదుపాయం. 9848091341, 9346176356

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227

■ హోటల్ కుంభకర్ణ కొరిటిపాడు నందు పనిచేయుటకు రూమ్స్ క్లీన్ చేయుటకు బాయ్స్/గర్ల్స్ కావలెను. జీతం: 10,000/- సంప్ర: 80564 30833

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెని నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి క్రొత్త రికార్డ్స్ వ్రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ : 8465843194

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9058508586

■ Wanted Teachers Pre Kg to 2nd Academic Incharge, Fluency in English is Must. Montessori School, Guntur. 8121400100

■ Wanted Female Computer & Operator with good typing speed and good tele calling skills for lady telecalelrs for an educational consultancy. Qul: BTech, Sal:upto 15K ✆ 8951335353

■ గుంటూరు, పరిసర ప్రాంతాలలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలో మా సంస్థ తరుపున పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సూపర్‌వైజర్ అర్హతలు: ఇంటర్/ డిగ్రీ, వయస్సు: 30-45 సం॥ ఎత్తు: 05'-06'' ఆపైన రిటైర్డ్ ఆర్మీ, పారా మిలటరీ వారికి ప్రాధాన్యత. గార్డ్ అర్హతలు: 10th, వయస్సు: 23-45 సం॥, ఎత్తు: 05'-05'' ఆపైన. లేబర్ యాక్ట్ ప్రకారం జీతం PF, ESI సౌకర్యం కలదు. ఉ.11 గం॥ నుండి మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర: సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్, బృందావన్ గార్డెన్స్, ప్యారడైజ్ రెస్టారెంట్ ప్రక్కన, గుంటూరు. 7095125556, 0863-2351838

■ దాచేపల్లి దగ్గర, సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు అర్జంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచిజీతం ఫ్రీరూం క్యాంటీన్ మీల్స్ 18 రూ. ✆ 84848 35928, 63044 88636

■ ప్రకాశం జిల్లా కనిగిరిలోని ఒక ప్రముఖ స్కూల్ నందు పనిచేయుటకు ఇంగ్లీష్ (8th వరకు), మాథ్స్ (8thవరకు) రెసిడెన్షియల్ టీచర్లు, వార్డెన్లు (Male & Female) మరియు వాచ్‌మాన్ కావలెను. సంప్ర॥ ✆ 99510 56560, 84669 50898

■ దాచేపల్లి ప్రముఖ సిమెంటు ఫ్యాక్టరీలో పనిచేయుటకు డ్రైవర్ & కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం PF, ESIలు కలవు. ✆ 73860 12524, 96401 41999

■ Wanted Field Executives to work in Banking sector. Good Salary + Incentive + Petrol Allowance. Contact time : 10 am to 6 pm. Ph : 79013 33864, 75691 52824

■ Vij శ్రీనిధి హోంకేర్ నందు పనికి ఆయాలు, వార్డు బాయ్స్, నర్సులు బేబీకేర్, ఇంటి/వంట పనికి స్త్రీ / పు॥లు కావలెను, జీతం : 13-50k, రూం+ మీల్స్, ఫోన్ : 9515019926, 7989776351.

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులకు, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి + భోజనం, జీ. 18k. ఏజెంట్ కమిషన్ 3k, ఫోన్: 9840359999, 9840199999

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4 లైన్లు) ప్రతి అదనపు లైను రూ. 100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం ప్రతి ప్రకటనకు G.S.T. 5% అదనం

ఈ కేంద్రాల్లో ప్రకటనలు బుక్ చేసుకోవచ్చు గుంటూరు 97034 67843 97030 13015 92904 02000

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించి ఏదైనా ప్రతిస్పందించాల్సిందిగా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారులు చేసే వాగ్దానాలకు ఈ పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పోక్సో కోర్టు స్పెషల్ పీపీగా శ్యామల నియామకం



గుంటూరు లీగల్: పోక్సో కోర్టు స్పెషల్ పీపీగా కె.శ్యామలను నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి హరీష్ కుమార్ గుప్తా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలోనూ ఇదే కోర్టులో ఆమె స్పెషల్ పీపీగా మూడేళ్లు పనిచేశారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ తాను మళ్లీ స్పెషల్ పీపీగా కొనసాగేందుకు అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నట్లు చెప్పారు. శ్యామల ఈ పదవిలో మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. గుంటూరు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పోలూరి వెంకటరెడ్డి, బార్ కౌన్సిల్ మెంబర్ వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, జీపీ పోకల వెంకటేశ్వరరావు, ఏపీపీలు వజ్రాల రాజశేఖరరెడ్డి, రమణారెడ్డి, గేరా సుబ్బారావు, సాగర్ తదితరులు శ్యామలకు అభినందనలు తెలిపారు.

మెడికల్ ఆఫీసర్ ఉద్యోగాలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

గుంటూరు మెడికల్ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం పరిధిలో కాంట్రాక్టు మెడికల్ ఆఫీసర్ ఉద్యోగాలకు 21న వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డాక్టర్ జె.హనుమంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీబీఎస్ విద్యార్హతతో మూడు మెడికల్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ. 53,495లు రెమ్యూనరేషన్ చెల్లిస్తారన్నారు. అర్హత, ఆసక్తి ఉన్నవారు ఈనెల 21 గుంటూరు డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంటల్లోపు వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జిరాక్స్ సెట్ కాపీలతో హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు, దరఖాస్తు కోసం గుంటూరు. ఏపీ.జీవో.ఇన్ వెబ్‌సైట్‌లో చూడాలని వెల్లడించారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన అవసరం

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు పద్మావతి



జే.పంగులూరు: పిల్లలు బడిలో.. పెద్దలు పనిలో ఉండాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. మండల పరిధిలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఆమె పరిశీలించారు. పాఠశాలలో పలు రికార్డులు, మధ్యాహ్నం భోజనం మెనూ పరిశీలించారు. అనంతరం పద్మావతి గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రతి పాఠశాలలో కంప్లెయింట్ బాక్స్ ఉండాలని సూచించారు. చిన్ననాటి నుంచే విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. బాలకార్మికుల వ్యవస్థ అరికట్టటానికి ప్రభుత్వం విద్యావిధానంలో అనేక మార్పులు తీసుకొచిందన్నారు. 8వ తరగతి నుంచే విద్యార్థులకు సీబీఎస్సీ సిలబస్, ట్యాబ్‌లు పంపిణీ వారి చదువుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ క్రిష్ణకుమారి, హెచ్‌ఎం గుమ్మా శ్రీనివాసరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్టీఆర్ కళాపరిషత్ నాటిక పోటీలు

ఉత్తమ ప్రదర్శనగా 'చీకటిపువ్వు'



కళాపరిషత్ పోటీల్లో ప్రథమ బహుమతిని అందుకుంటున్న కళాకారులు

యద్దనపూడి: ఐదురోజుల పాటు మండలంలోని అనంతవరం గ్రామంలో నిర్వహించిన ఉభయ తెలుగురాష్ట్రాల నాటిక పోటీలు బుధవారం అర్ధరాత్రి ముగిశాయి. చైతన్య కళాభారతి కరీంనగర్ వారు ప్రదర్శించిన 'చీకటిపువ్వు' ఉత్తమ ప్రదర్శనగా ఎంపికై ంది. ద్వితీయ ప్రదర్శనగా రసఝరి పొన్నూరు వారు ప్రదర్శించిన 'గుర్తుతెలియని శవం', తృతీయ ప్రదర్శనగా న్యూస్టార్ మోడరన్ థియేటర్ విజయవాడ వారి 'పిపీలికం', ఉత్తమ జ్యూరీ ప్రదర్శనగా శ్రీసాయి ఆర్ట్స్ కొలకలూరి వారు ప్రదర్శించిన 'గమ్యస్థానాల వైపు' నాటిక నిలిచింది. అలాగే ఉత్తమ నటుడు రవీంద్రారెడ్డి (అతీతం), ఉత్తమ క్యారెక్టర్ యాక్టర్ వైఎస్ కృష్ణేశ్వరావు (గుర్తుతెలియని శవం), సహాయ నటుడిగా శివరామిరెడ్డి (చీకటిపువ్వు), ఉత్తమ దర్శకత్వం డాక్టర్ ఎం.చౌదరి (పిపీలికం), ఉత్తమ రచన పరమాత్ముని శివరాం (చీకటి పువ్వు), ఉత్తమనటి జ్యోతిరాజ్ (అందిన ఆకాశం), ఉత్తమ హాస్యనటుడు జీఎస్ చలపతిరావు (మనిషి మంచోడే), ఉత్తమ విలన్ సత్యనారాయణ (రాతిలోని తేమ), ఉత్తమ బాలనటుడు చిరంజీవి రోహిత్ (పిపీలికం), ఉత్తమ క్యారెక్టర్ నటి సురభి ప్రభావతి (గమ్యస్థానాల వైపు), ఉత్తమ సహాయనటి జి.లహరి (గుర్తుతెలియని శవం)లకు అవార్డులు లభించాయి. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా మల్లాది శివనారాయణ, టి.మధుకుమార్, కె.దేవేంద్రలు వ్యవహరించారు. కళాపరిషత్ నాటికల పోటీలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ అనంతవరం ఎన్టీఆర్ కళాపరిషత్ తరఫున నిర్వాహకులు గుదే పాండురంగారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిర్వాహకులు జి.పాండురంగారావు, వెంకట సుబ్బారావు, తారక రామారావు, వంశీ, సాంబశివరావు, సుబ్బారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నూటా అధ్యక్షుడిగా డాక్టర్ నాగరాజు



ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అధ్యాపక సంఘం (నూటా) అధ్యక్షుడిగా దూర విద్యా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు ఎన్నికయ్యారు. నూటా కార్యవర్గానికి గురువారం జరిగిన ఎన్నికలలో మొత్తం 72 ఓట్లకుగాను 71 ఓట్లు పోల్ అయ్యాయని ఎన్నికల అధికారి ఆచార్య ఎస్.మురళీ మోహన్ తెలిపారు. అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ బి.నాగరాజుకు 43 ఓట్లు రాగా ఆయనపై పోటీ చేసిన డాక్టర్ పి.బ్రహ్మజీరావుకు 28 ఓట్లు వచ్చాయి. వైస్ ప్రెసిడెంట్ గా ఆచార్య వి. రవికుమార్‌కు 40 ఓట్లు, కార్యదర్శిగా ఎన్నికైన ఆచార్య బి.హరిబాబుకు 38 ఓట్లు వచ్చాయి. సంయుక్త కార్యదర్శిగా గెలుపొందిన ఆచార్య ఎం.సుబ్బారావుకు 35 ఓట్లు వచ్చాయి. ట్రెజరర్‌గా గెలుపొందిన ఆచార్య సి.హెచ్ లింగరాజుకు 36 ఓట్లు వచ్చాయి. సైన్స్ రిప్రజెంట్స్‌గా ఎన్నికైన ఆచార్య డి.రామచంద్రారావుకు 26 ఓట్లు వచ్చాయి. మరో సైన్స్ రిప్రజెంట్ స్థానానికి ఆచార్య సంధ్యాకోల్, ఆచార్య కేవీ శాంతిశ్రీకి చెరొక 21 ఓట్లు వచ్చాయి. ఇద్దరికీ సమాన ఓట్లు రావడంతో ఇద్దరినీ సైన్స్ రిప్రజెంటేటివ్స్‌గా కొనసాగించాలని నూటా అధ్యక్షుడు చేసిన సూచనకు అంగీకారం తెలిపారు. ఆర్ట్స్ రిప్రజెంటేటివ్‌లుగా డాక్టర్ ఈవీ పద్మజ, ఆచార్య జి.రాజామోహనరావులు ఎన్నికయ్యారు. నూటా అధ్యక్షుడు డాక్టర్ బి.నాగరాజు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న విశ్వవిద్యాలయ అధ్యాపకుల సమస్యలు పరిష్కారమయ్యే దిశగా అందరి సహకారంతో తెలిపారు.

పోలీస్ రాత పరీక్షకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు



మాట్లాడుతున్న రీజనల్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు

- రీజనల్ కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు
- 18 కేంద్రాలు, 10,312 మంది అభ్యర్థులు

నరసరావుపేట ఈస్ట్: ఈ నెల 22వ తేదీ జరగనున్న పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్ష నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా కట్టుదిట్టంగా నిర్వహించేందుకు సహకరించాలని పరీక్ష రీజనల్ కో-ఆర్డినేటర్, జేఎన్‌టీయూ-ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ శ్రీనివాసరావు కోరారు. కళాశాల ఆడిటోరియంలో గురువారం పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్ష నిర్వహణపై పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రొఫెసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పరీక్ష నిర్వహణ విధి విధానాలను వివరించారు. పరీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటి గంటకు ముగుస్తుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని తెలిపారు. ఉదయం 10 గంటలు దాటిన తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా ఎట్టిపరిస్థితుల్లోనూ అభ్యర్థులకు కేంద్రంలోకి అనుమతించరని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్‌లు అనుమతించరని తెలిపారు. ఇన్విజిలేటర్లకు సైతం పరీక్ష హాల్‌లోకి ఫోన్ అనుమతి లేదన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వం మంజూరు చేసిన ఆధార్‌కార్డ్, ఓటర్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఏదో ఒక గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని తెలిపారు. హాల్ టికెట్‌పై ఉన్న ఫొటో గుర్తింపుకార్డు ఫొటో సరిపోల్చుకొని అభ్యర్థులను పరీక్షా హాల్‌లోకి అనుమతివ్వాలని వివరించారు. పరీక్ష పూర్తయ్యేంత వరకు విధి నిర్వహణలో ఉన్న ఆయా కళాశాలల సిబ్బంది మినహా ఎవరిని పరీక్షా కేంద్రాల వద్దకు అనుమతించరని తెలిపారు.

18 కేంద్రాలు.. 10,312 మంది అభ్యర్థులు

నరసరావుపేట రీజియన్ పరిధిలో 10,312 మంది అభ్యర్థులు పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్షకు హాల్ టికెట్లు పొందారని ప్రొఫెసర్ శ్రీనివాసరావు తెలిపారు. వీరిలో 8,340 మంది పురుషులు కాగా, 1972 మంది మహిళలని వివరించారు. నరసరావుపేట కేంద్రంగా 18 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అభ్యర్థులు తమకు కేటాయించిన కేంద్రాలకు సకాలంలో హాజరై ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామరెడ్డి



మాట్లాడుతున్న జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామరెడ్డి

నరసరావుపేట రూరల్: రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం వల్లే యువత ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని జిల్లా రవాణా శాఖ అధికారి టీకే పరంధామరెడ్డి తెలిపారు. నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పరంధామరెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాన్ని నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. కారు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపటం ప్రమాదకరమని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, చట్టాలు ఉన్నది ప్రజల రక్షణ కోసమేనని పేర్కొన్నారు. వాటిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణప్రసాద్ మాట్లాడుతూ మోటార్ వాహన చట్టంలోని నిబంధనలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కావ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీల్, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ ఐ.శ్రీధర్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీ భావనారాయణ స్వామి వారి దేవస్థానము, పొన్నూరు, గుంటూరు జిల్లా

ఈ- టెండరు, సీల్డు టెండరు కం బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెం. 28/2022 తేది: 20-01-2023

పై దేవాలయమునకు చెందిన య.2-51 సెంట్ల స్థలము, అందులోని స్కూల్ బిల్డింగుతో సహా 11 సంవత్సరములకు అద్దెకు ఇచ్చుటకు ఇ-టెండర్లు మరియు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఇ-టెండరు కొరకు www.apeprocurement.gov.in లో చూడగలరు. ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయము నందు సంప్రదించగలరు.

బహిరంగ వేలము జరుగు తేదీ. 01-02-2023 ఉదయం గం. 11-30 ని.లకు

సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి, సెల్: 9491000730